# మనం



కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు



శుక్రవారం | 8 | ఆగష్టు | 2025 | పేజీలు: 6


## కొండపైన నిబంధనలకు విరుద్ధంగా దుఖాణం పెట్టిన హరీ





2 లో

# దసరా పండుగ పనుల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



-విజయవాడ పశ్చిమ, మనం న్యూస్

6 లో

గుత్తేదారు కృష్ణంరాజు నుంచి రూ.25లక్షల లంచం

స్కూళ్ల బిల్లులు చెల్లించేందుకు భారీగా లంచం డిమాండ్

లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిన గిరిజన సంక్షేమశాఖ ఈఎన్సీ శ్రీనివాస్



6 లో



# విజయవాడలో ఏసీబీకి చిక్కిన భారీ తిమింగలం

-విజయవాడ సెంట్రల్, మనం న్యూస్



2 లో

## అభ్యర్థుల విత్ డ్రా ప్రక్రియలో అవకతవకలు



5 లో

## ప్రకృతితో మమేకం మనసుకు హాయినిచ్చింది

భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు

# అమ్మవారి సేవలో మాజీ మంత్రి



మోపిదేవి, ఆగష్టు 07(మనం న్యూస్): కృష్ణా జిల్లా, మోపిదేవి మండలం, మోపిదేవిలో భక్తుల చేత విశేష పూజలు అందుకు టున్న శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ మాజీ హోంశాఖ మంత్రినిమ్మకాయల చిన్న రాజప్ప దర్శించుకున్నారు.దేవస్థానానికి వచ్చిన నిమ్మకాయల చిన్న రాజప్పగారిని ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు గారు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు.ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి, మొక్కుబడులు చెల్లించుకున్న అనంతరం నిమ్మకాయల చిన్న రాజప్ప శ్రీ స్వామి వారిని దర్శించుకొనగా, ఆలయ అర్చకులు పూజలు నిర్వహించారు. నిమ్మకాయల చిన్న రాజప్పని ఆలయ మర్యాదలతో శ్రీరామ వరప్రసాదరావు ఘనంగా సత్కరించి, ప్రసాదాలను అందజేసి, శ్రీ స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు.

# ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి



పెనుగంచిప్రోలు, ఆగస్టు 07 (మనం న్యూస్): పెనుగంచిప్రోలులో మునేరు వద్ద కాజ్ వే పై నుండి ట్రాక్టర్ ప్రమాదవశాత్తు మునేటిలో బోల్తా పడిన ఘటన గురువారం నాడు చోటుచేసుకుంది. దీంతో ట్రాక్టర్ డ్రైవర్ రాజు (35) దుర్మరణం చెందగా పలువరు గాయాలపాలయ్యారు. మృతుడు వత్సవాయి మండలం దేసినేనిపాలెంకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. గాయపడిన వారిని చికిత్స నిమ్మిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## సుపరి పాలనలో తొలి అడుగు టిడిపి మాజీ ఫోర్ లీడర్



విజయవాడ సెంట్రల్ ఆగష్టు 7 (మనం న్యూస్ ): 57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరి పేట పరిధిలో ఏడాది సుపరి పాలనలో కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు గురించి వివరించి ఏమైనా సమస్యలు ఉంటే తెలుపమని చెప్పి వివరాలు తెలుసుకున్న తూర్పు నియోజకవర్గ పరిశీలకులు టిడిపి మాజీ ఫ్లోర్ లీడర్ మరియు నాగవంశ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ ఎరుబోతు రమణారావు ఈ కార్యక్రమంలో పాండు మచ్చఇమ్మనుయేల్ ఈశ్వరి లీల డివిజన్ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

## డ్రైనేజీ, మంచినీటి పైపులైన్లను సుందరంగా తీర్చిదిద్దుతాం

- తెదేపా సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్



మచిలీపట్నం ఆగస్టు 07(మనం న్యూస్):కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ లు కలెక్టర్ ఆఫీస్ దగ్గర ఉన్న రిజర్వాయర్ కు వెళ్ళు పంపింగ్ మంచినీటి మెయిన్ లైన్ పైపుల మరమ్మత్తులు చేస్తుండడాన్ని చూసి, సిడిఓబి అగ్రహారంలో గల మున్సిపల్ పార్కు ఇబ్బందులను కూడా మున్సిపల్ ఏ.ఈ. జ్యాలాదీప్తి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ నగరంలో డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేయడం జరుగుతోందన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర సారథ్యంలో డ్రైనేజీల్లో షిల్టు తీయించడం జరుగు తోందన్నారు. మంచినీటి పైపులైన్ లీకేజీలను పరిశీలించి ఎక్కడికక్కడ అధికారులతో సమీక్షించి లీకేజీలను సరిచేసి ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించే విధంగా రిపేర్లు చేయించడం జరుగు తోందన్నారు.నగర అభివృద్ధి, సంక్షేమమే, కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. డ్రైనేజీలలో షిల్ట్ తీయించి, మంచినీటి పైపులైన్ మరమ్మత్తులు చేయించి ప్రజలకు శుభ్రమైన మంచినీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.

# కొండెపి పంచాయతీ ఎన్నికలలో అభ్యర్థుల విత్ డ్రా ప్రక్రియలో అవకతవకలు

- వైసిపి మాజీ మంత్రులు ఆరోపణ

విజయవాడ సెంట్రల్ ఆగష్టు 7 (మనం న్యూస్): ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని కి ఫిర్యాదు చేసిన మాజీ మంత్రులు ఆదిమూలపు సురేష్ , వెలంపల్లి శ్రీనివాసరావు తదితర వైసిపి నేతలువైసిపి సర్పంచ్ అభ్యర్థి పల్లె మేరీ సంతకం ఫోర్జరీ చేసి విత్ డ్రా చేసారని ఫిర్యాదు రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని ని వారి కార్యాలయం నందు గురువారం నాడు మాజీ మంత్రులు ఆదిమూలపు సురేష్ వెలంపల్లి శ్రీనివాసరావు మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తదితర వైసిపి నేతలు కలిసి కొండెపి పంచాయతీ ఎన్నికలలో జరిగిన అవకతవకలు గురించి ఫిర్యాదు చేసారు. సుమారు 14 సంవత్సరాల తర్వాత కొండెపిలో జరుగుతున్నా పంచాయతీ ఎన్నికలలో వైసిపి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పల్లె మేరీ సంతకాన్ని ఫోర్జరీ చేసి నామినేషన్ విత్ డ్రా చేసారని, నామినేషన్ విత్ డ్రా ప్రక్రియలో అవకతవకలు జరిగాయని, ఏకపక్షంగా గ్రామ సర్పంచ్ ని ప్రకటించారని ప్రజాస్వామ్యాన్ని కూని చేసారని ఫిర్యాదు చేసారు

# కొండపైన నిబంధనలకు విరుద్ధంగా దుఖాణం పెట్టిన హరీ

- పట్టించుకోని దుర్గ గుడి అధికారులు




విజయవాడ పశ్చిమ, ఆగస్టు 07 (మనం న్యూస్): దుర్గ గుడిలో హరి అనే వ్యక్తి అక్రమాల చిట్టా తవ్వేకొద్దీ బయటకు వస్తున్నాయి. మనం దిన పత్రికలో వస్తున్న వరుస కథనాలతో హరీ వలన నష్టపోయిన బాధితులు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు. కొండమీద ఉన్న షాపులు, భవనాలను 2016లో తెదేపా అధికారంలో ఉండగా పగుల గొట్టారు. పగుల గొట్టిన తరువాత కొండమీద షాపులు కానీ, భవనాలు కానీ ఏమీ ఉండకూడదనీ, ఆలయాన్ని అభివృద్ధియాలనే ఉద్దేశ్యంతో అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మహా మండపం ఐదవ అంతస్తులో ఐదు షాపులను ఇచ్చారు. ఒక్కో షాపుకు జిఎస్టీతో కలిపి 66వేల రూపాయలకు ఇచ్చారు. కనకదుర్గ నగర్ లో ఒక్కో షాపుకు జిఎస్టీతో కలిపి రు.1లక్షా 6వేల రూపాయలకు వేలం పాట ద్వారానే ఇచ్చారు. కొండపైన ఎటువంటి షాపులు ఉండకూడదనే నిబంధనలు ఉన్నాయి. ఆ కారణం చేతనే ఇవన్నీ కూడా ఏర్పాటు చేశారు. ఆ నిబంధనలకు తూట్లు పొడుస్తూ వైసిపి ప్రభుత్వం హయాంలో కేవలం మొబైల్ మినీవ్యాను పైన విజయ డైరీకి చెందిన పాల ఉత్పత్తులను అమ్ముకోవడానికి (కదిలే దుఖాణం) కేవలం పదివేల రైపాయలతో పాటు 18 శాతం జిఎస్టీ, 5 వేలు డిపాజిట్ కట్టాలంటూ ధర్మకర్తల మండలి తీర్మానం నెంబర్ 34 ద్వారా 27 ఏప్రిల్ 2023లో తీర్మానం చేశారు. దీనిని ఆధారంగా చేసుకుని ఆర్ సి నెంబర్ .సి1/6809/2022, 14 మార్చి 2024న దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం లీజుల విభాగం దేవస్థానం నందు కొండపైన మొబైల్ వాహనం ద్వారా విజయడైరీ వారి పాలు, పాల ఉత్పత్తులను అథరైజ్ డీలర్ ద్వారా అమ్ముకొనుటకు మెస్సర్స్ డి.కృష్ణా జిల్లా మిల్క్ ప్రొడ్యూసర్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ కు నెలకు పదివేల రూపాయలు అద్దె గాను, 18 శాతం జిఎస్టీ అధనంగా కట్టాలంటూ అనుమతులు ఇచ్చినట్లు తెలుస్తోంది. సాధారణ వ్యాపారులకు ఐతే వేలం పాట పెట్టి 60 వేల నుండి లక్షల రూపాయలు వసూలు చేస్తున్న దుర్గ గుడి అధికారులు విజయ డైరీ పేరుతో కేవలం 10 వేల రూపాయలకే అనుమతులు ఇవ్వడం వెనుక వైసిపి హస్తం ఉండడంతో పాటు భారీ అవినీతి జరిగినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే విజయ డైరీ స్థానంలో హరీ అనే వ్యక్తి అక్కడ ఎంట్రీ ఇచ్చాడు. అదీ కూడా మినీ వ్యానుకు బదులుగా ఏకంగా కొండమీద దుఖాణం పెట్టాడు హరీ. తాను విజయ డైరీ వద్ద సబ్ కాంట్రాక్ట్ తీసుకున్నానంటూ అందరి ముందు చెబుతున్న హరీ తాను జగన్ అనే మరో వ్యక్తికి పీస్ కాంట్రాక్ట్ ఇచ్చినట్లు సమాచారం. ప్రతీ నిత్యం అటుగానే తిరుగుతున్న లీజర్ సెక్షన్ అధికారులు గానీ, లీజర్ సెక్షన్ భాధ్యతలు నిర్వర్తిస్తున్న అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రంగారావుకు కూడా ఇది కనిపించడం లేదా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. లీజుల సెక్షన్ వారు కానీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇఒ. శీనా నాయక్ పర్యవేక్షణ పేరుతో హడావిడి చేస్తున్నారు. కానీ కొండపైన ఉన్న ఈ షాపు పైన ఆయన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కాక స్థానికులు తలలు పట్టుకుంటున్నారు. ప్రజలందరూ హరి అక్రమాల గురించి స్పందిస్తున్నా గానీ అసలు స్పందించాల్సిన ఇఒ. శీనా నాయక్ మాత్రం మౌన పాత్ర ఎందుకు వహిస్తున్నారో ఆ దుర్గమ్మకే తెలియాలి. ఇప్పటికైనా కొండమీద వైసిపికి చెందిన హరీ అనే వ్యక్తి ఆగడాలకు ఇఒ. చెక్ పెడతారా లేదా అనేది చూడాలి.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి




- సూపర్డెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ ఎస్ రవి కిషోర్

విజయవాడ పశ్చిమ, ఆగష్టు 7 (మనం న్యూస్ ): కేంద్ర ప్రభుత్వ పథకాలైన పోస్టల్ బీమా పథకాలు ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ఫైనాన్షియల్ డిజిటల్ సేవలు యువత ఉపాధి కోసం డిజిటల్ మార్కెటింగ్ డేటా ఎంట్రీ ఆపరేటర్ ల్యాండ్ సర్వేయర్ జూనియర్ స్మార్ట్ మీటర్స్ వంటి ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి ప్రజలందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవడానికి భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ విజయవాడ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ ఎస్ రవి కిషోర్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ పి నాగలక్ష్మి, ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ కె అనుదీప్ ఐపి పి బి సీనియర్ మేనేజర్ శ్రావణ్ కుమార్ సీడాప్ జె డి ఎం బి సుమలత నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ట్రైనర్ ఇంచార్జ్ ఎస్ సైదులు నాయక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ఆర్గనైజర్ శ్రీకాంత్ఎమ్మెల్యే కార్యాలయ వెల్ఫేర్ ఆఫీసర్ రియాజ్ సుల్తానా పాల్గొని కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారుబ్యాంకులకు దీటుగా పోస్టల్ సేవలు అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ ఎస్ రవి కిషోర్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ ఎస్ రవి కిషోర్ మాట్లాడుతూ బ్యాంకులకు దీటుగా వినియోగదారులకు పోస్టల్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు ఆర్థిక లావాదేవీలు పోస్టల్ సేవల ద్వారా సులభమైన ఆధునిక మార్పులకు శ్రీకారం చుట్టామని తెలిపారు పోస్టల్ సేవలు డిజిటల్ అకౌంట్ల పట్ల ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పిస్తున్నామన్నారు ప్రతి ఒక్కరూ బేసిక్ సేవింగ్ అకౌంట్స్ సుకన్య సమృద్ధి యోజన పోస్టల్ డిపార్ట్మెంట్ వారు అందిస్తున్న వివిధ రకాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారుఆర్థిక వ్యవస్థలో ఐ పీపీ బీ ప్రధాన పాత్ర పోషిస్తుంది ఐ పీ పీ బీ బ్రాంచ్ మేనేజర్ కే అనుదీప్ ఐ పీ పీ బీ బ్రాంచ్ మేనేజర్ కే అనుదీప్ మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు 2018 లో ప్రధాని మోడీ ప్రారంభించిన ఐ పీ పీ బీ దేశవ్యాప్తంగా 12 కోట్ల ఖాతాలు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 50 లక్షల ఖాతాలను కలిగి ఉందన్నారు పూర్తిస్థాయి బ్యాంకులు గా ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చే డబ్బు నేరుగా మీ బ్యాంకు ఖాతాలోకి రావడానికి ఎన్ పి సి ఐ ద్వారా ఖచ్చితమైన సేవలను అందిస్తున్న పోస్టల్ డిపార్ట్మెంట్ సేవలు, ప్రమాద బీమా లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ లో భాగస్వామ్యులై ,సద్వినియోగం చేసుకోవాలని అనుదీప్ కోరారు

### ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం

నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఏపీ ట్రైనర్ ఇంచార్జ్ ఎస్ సైదులు నాయక్ నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఏపీ ట్రైనర్ ఇంచార్జ్ ఎస్ సైదులు నాయక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మెరుగు పరిచి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో పశ్చిమ లో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలలో యువతను నిరుద్యోగులను భాగస్వామ్యులను చేస్తున్నామన్నారు.జూ ముఖ్యంగా ఎమ్మెల్యే సుజనా చొరవతో ఏపీలో మొదటిసారిగా పశ్చిమ లో స్మార్ట్ మీటర్ల పై శిక్షణనిస్తున్నామని తెలిపారు.డిజిటల్ మార్కెటింగ్ డేటా ఎంట్రీ ఆపరేటర్ల్యాండ్ సర్వేయర్ జూనియర్ స్మార్ట్ మీటర్స్ లో శిక్షణ మహిళల కోసం బ్యూటీ పార్లర్ టైలరింగ్ తదితర కోర్సులలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నామని నిరుద్యోగ ఎస్సీ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పశ్చిమ లోని ఆర్పీలు సుజనా మిత్ర కోఆర్డినేటర్లు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రాయపూడి వేణుగోపాలరావు కుమారుడు సాయి అనిరుధ్ కు విక్కుర్తి ఆశీస్సులు



అవనిగడ్డ ఆగస్టు 07 (మనం న్యూస్):జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, కేడీసీసీ బ్యాంకు లీగల్ అడ్వైజర్ రాయపూడి వేణుగోపాలరావు కుమారుడు సాయి అనిరుధ్ కు ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు ఆశీస్సులు అందించారు. వేణుగోపాలరావు, లక్ష్మి దంపతుల కుమారుడు సాయి అనిరుధ్ కు అలాగే మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి వాస్తవ్యులు చిలుముల స్వామి శంకర్, రామలక్ష్మి దంపతుల కుమార్తె విజయ వాణి ల వివాహం ఈనెల 9వ తేదీ శనివారం రోజున జరగనుంది. వివాహ మహోత్సవంలో భాగంగా గురువారం అవనిగడ్డలోని రాయపూడి వేణు గృహం సమీపంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విందు కార్యక్రమానికి విక్కుర్తి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు జనసేన పార్టీ ముఖ్య నేతలు, న్యాయవాదులతో విక్కుర్తి కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా సాయి అనిరుధ్ ను విక్కుర్తి శ్రీనివాస్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విక్కుర్తి రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, పులిగడ్డ చంద్ర ,రేపల్లె ముసలయ్య, రేపల్లె ఈశ్వరరావు ,బర్మా శ్రీనివాసరావు ,రాజా పాల్గొన్నారు

# కుట్టు మిషన్ ఉచిత శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే




**నందిగామ,ఆగస్టు 7,(మనం న్యూస్):** నందిగామ పట్టణంలోని చైతన్య కాలేజ్ సమీపంలో సృజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 8వ బ్యాచ్ కుట్టు మిషన్ ఉచిత శిక్షణ కేంద్రం గురువారం నాడు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,శాసనసభ్యులు తంగిరాల సౌమ్య, కూటమి నాయకులతో కలిసి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా సృజన ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు మరియు సమాజంలో వారు చేస్తున్న సామాజిక సేవల గురించి సౌమ్య విశేషంగా ప్రశంసించారు. సృజన ఫౌండేషన్ గత కొన్నేళ్లుగా నిరంతరం సమాజంలోని నిరుపేద మరియు అవకాశాలు లేని వర్గాలకు చెందిన మహిళల సాధికారత కోసం కృషి చేస్తోంది. కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ద్వారా మహిళలకు ఉచితంగా కుట్టు మరియు టైలరింగ్ శిక్షణ అందించడం ద్వారా వారిని ఆర్థికంగా స్వావలంబనగా తీర్చిదిద్దడం ఈ సంస్థ లక్ష్యం. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు వందలాది మహిళలు శిక్షణ పొంది, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకున్నారు. ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ తంగిరాల సౌమ్య , 'సృజన ఫౌండేషన్ చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయం. మహిళలకు నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా వారి జీవనోపాధికి బాటలు వేయడం ఈ సంస్థ యొక్క గొప్పతనం. ఈ కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం మహిళలకు కేవలం నైపుణ్యం మాత్రమే కాదు, ఆత్మవిశ్వాసాన్ని, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కూడా అందిస్తుంది,' అని అన్నారు. ఈ కార్యక్రమం సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు స్వావలంబన దిశగా ఒక మహత్తరమైన అడుగు అని ఆమె పేర్కొన్నారు.సృజన ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఈ 8వ బ్యాచ్లో శిక్షణ పొందే మహిళలకు ఆధునిక కుట్టు యంత్రాలు, డిజైనింగ్ టెక్నిక్లు మరియు మార్కెట్ డిమాండ్కు అనుగుణంగా ఉత్పత్తుల తయారీపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తయిన వారికి సర్టిఫికెట్లతో పాటు, స్వయం ఉపాధి కోసం అవసరమైన మార్గదర్శనం మరియు సహాయం కూడా అందించనున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, స్థానిక కూటమి నాయకులు, సృజన ఫౌండేషన్ సభ్యులు, శిక్షణ పొందే మహిళలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సృజన ఫౌండేషన్ యొక్క ఈ సేవా కార్యక్రమం నందిగామ పట్టణంలో మహిళా సాధికారతకు ఒక కొత్త అధ్యాయాన్ని రాస్తుందని అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు.

# గిరిజన సంక్షేమ వసతి గృహ పాఠశాలను తనిఖీ చేసిన రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్



**ఉయ్యూరు ఆగస్టు 07 (మనం న్యూస్):** ఉయ్యూరులోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ వసతి గృహ పాఠశాలను రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్ రెడ్డి తనిఖీ చేశారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఆయన తన సిబ్బందితో గురువారం ఉదయం ఉయ్యూరులోని రాజేంద్ర నగర్ లో గల బాలుర గిరిజన సంక్షేమ వసతి గృహ పాఠశాలతో పాటు అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీలు చేశారు. తొలుత ఆయన గిరిజన సంక్షేమ వసతి గృహ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. మధ్యాహ్నం భోజనం పథకం ఎలా ఉంటుందని ఆయన ఆరా తీయగా, వారంలో రెండు సార్లు చికెన్, గుడ్డు, పాలు, సాయంత్రం పూట స్నాక్స్, రాత్రిపూట పండ్లు ఇస్తున్నారని, వార్డెన్ తమను బాగా చూసుకుంటున్నారని విద్యార్థులు చైర్మన్కు తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇక్కడ కల్పిస్తున్న వసతులను వారి గ్రామాల్లోని ఇతర పిల్లలకు వివరించి అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా వివరించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఆయన వసతి గృహంలో వంటగది, స్టోర్ రూమ్ లను పరిశీలించి, విద్యార్థులకు సిద్ధం చేసిన అల్పాహారాన్ని రుచి చూశారు. ఉప్మా రుచిగా ఉందని, వసతి గృహాన్ని మంచిగా నిర్వహిస్తున్నది చైర్మన్ ప్రిన్సిపల్ ను ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం ఆయన అదే పాఠశాలకు సమీపంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల హాజరు రిజిస్టర్, గర్భిణి, బాలింతల పౌష్టికాహారం, స్టాకు నమోదు తదితర రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీ చేశారు. ఎక్కువమంది పిల్లలు అంగన్వాడికి వచ్చే విధంగా పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆయన ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్త, సూపర్వైజర్లకు సూచించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి జి మోహన్ రావు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి, ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్, అంగన్వాడి సూపర్వైజర్ రాఘవమ్మ, అంగన్వాడి కార్యకర్త ఎం కనకరత్నం తదితరులు చైర్మన్ వెంట ఉన్నారు.


# లింగాల కాజ్ వే రాకపోకలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట ఆగస్టు 7 మనం న్యూస్ :** మున్నేరు నదిపై రెండు కోట్ల రూపాయలతో పునర్నిర్మాణం చేసిన కాజువే ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ గురువారం అధికారికంగా ప్రారంభించారు. ఆంధ్ర-తెలంగాణ రాష్ట్రాలను అనుసంధానించే ప్రధాన మార్గమైన ఈ లింగాల కాజ్ వే, గత ఏడాది సెప్టెంబరు నెలలో మున్నేరు నదికి వచ్చిన భారీ వరదల ధాటికి పూర్తిగా దెబ్బతింది. దీంతో రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. సిమెంట్ ముడిసరుకు రవాణా, గ్రామాల ప్రజల రాకపోకలు తీవ్రంగా నిలిచిపోయాయి. ఈ పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే రాజగోపాల్ తాత్కాలిక మరమ్మతులతో పాటు, శాశ్వత పరిష్కారం కోసం ప్రయత్నించారు. సిమెంట్ కంపెనీల సహకారంతో తాత్కాలికంగా రహదారి మళ్లీ అందుబాటులోకి తీసుకువచ్చారు. కానీ అది కూడా కొంతకాలంలో పాడైపోవడంతో, తాత్కాలికం కంటే శాశ్వతమే అవసరమని నిర్ణయించారు. ఆర్ అండ్ బి అధికారులతో చర్చలు జరిపి, ప్రభుత్వం నుంచి రూ.2 కోట్లు మంజూరు చేయించారు. గుత్తేదారు జూన్లో పనులు ప్రారంభించి, జూలై నాటికి 80 శాతం పనులు పూర్తిచేశారు. ఇటీవలే చేపట్టిన స్లాబు కల్వర్టుల నిర్మాణం కూడా 100% పూర్తవడంతో, వాహనాల రాకపోకలకు మార్గం పూర్తిగా అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ కాజ్ వే ను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులుతాతయ్య మాట్లాడుతూ, ప్రజల అవసరాలకు తగిన సమయానికి స్పందించడమే తమ కర్తవ్యం అని లింగాల కాజ్ వే పూర్తయింది అంటే, అది ఓ అభివృద్ధి కాదు - ప్రజల జీవన ప్రవాహానికి మళ్లీ ఊపిరి పెట్టినదే.' అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, వడ్లమూడి రాంబాబు, తొండపు జగన్మోహన్రావు, లింగాల సర్పంచ్ చల్ల విజయ కుమారి, ఎంపీటీసీ వేముల శివ, మల్లెల శివప్రసాద్, పెద్ది రామారావు, దోప్పలపూడి బ్రహ్మ రావు, యానాల గోపీచంద్, చిట్టూరి రమేష్, చావ నాగేశ్వరరావు, చిట్టూరి సుభాష్, మన్నె నారాయణ రావు, ఆవుల రామారావు, కిలారు సూర్యనారాయణ, కర్నాటి రఘు, మొల కృష్ణారావు, ఏపూరి నాగ శ్రీను, బూదాటి రామిరెడ్డి, కర్నాటి వెంకట్రావు, మార్కపుడి నాగేశ్వరరావు, పెంటేల శ్రీను, బొల్లం పురుషోత్తం, జిల్లేపల్లి సుధీర్ బాబు, మార్కపుడి వంశీ, ఆదిమల్ల రమేష్, గింజుపల్లి వీరబాబు, కర్నాటి శంకర్రావు, నందమూరి శ్రీను,కళ్యాణం అనంతరామయ్య, మురహరి హరినాథ్, సాగర్ల కృష్ణవేణి, కాకనబోయిన పాండురంగారావు, కాకాని కోటేశ్వరరావు, ఉప్పుగండ్ల వెంకటేశ్వరరావు, చెన్నా బాలకృష్ణ, ఉప్పుగండ్ల మాధవరావు, మేడేపల్లి ఫ్రాన్సిస్, తోట కృష్ణ, మునగాల వంశీ, పిట్ల సాంబశివరావు, అల్లిక కోటేశ్వరరావు మరియు ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగురుధాంకు విచ్చేసిన జిల్లెళ్ళముడి అమ్మ ప్రతిమ

- **గురు ధామ్ క్షేత్రంలో అపూర్వ స్వాగతం**



**జగ్గయ్యపేట, ఆగస్టు 7 మనం న్యూస్:** జిల్లెల్లముడి అమ్మవారి ప్రతిమ ను గురువారం బలుసుపాడు గురుద్దాం క్షేత్రానికి తీసుకొని వచ్చారు. హైదరాబాదులో రూపుదిద్దుకొని జిల్లెళ్ళముడి క్షేత్రానికి తరలి వెళ్తున్న శ్రీ జిల్లెల్లమూడి అమ్మ జీవ ప్రతిమకు జగ్గయ్యపేట శ్రీ గురుదమ్ ధర్మక్షేత్రం లో ఘనంగా స్వాగతం లభించింది. వారం రోజులు పాటు సద్గురు శ్రీ శివానందమూర్తి భగవానుల సన్నిధిలో విడిది చేసేందుకు విచ్చేసిన అమ్మ ప్రతిమను శివశ్రీ గెంటేల వెంకటరమణ దంపతులు శాస్త్రోక్తంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలోశాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను, యువ నేత శ్రీరామ్ చినబాబు తదితర ప్రముఖులు ఈ స్వాగత కార్యక్రమంలో పాల్గొన్నారు. మంగళ వాయిద్యాలు వేదమంత్రాలతో శ్రీ గురుదాంకు తోడుకొని వచ్చిన గురు కుటుంబ సభ్యులు అమ్మ నామ స్మరణలతో భజనలు చేశారు. కార్యక్రమంలో గురుదేవులు గెంటేల వెంకటరమణ అనుగ్రభాషణ చేస్తూఆధ్యాత్మికతతో పాటు మానవత్వానికి, విద్యా దానానికి ప్రతిరూపంగా నిలిచిన జిల్లెల్లముడి అమ్మ ప్రతిరూపం ఎందరికో స్ఫూర్తిదాయకమని అన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు శక్తి యాప్ పై అవగాహన





**జగ్గయ్యపేట ఆగస్టు 7 మనం న్యూస్ :** విద్యార్థులు శక్తి యాప్ పై అలానే డిజిటల్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలని శక్తి టీం ఇన్చార్జ్ నందిగామ ఎస్ఐ అభిమన్యు తెలిపారు. గురువారం ఉదయం నందిగామ సబ్ డివిజన్ ఏసిపి, ఏ బి జె తిలక్ ఆదేశాల మేరకు, జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వేంకటేశ్వర్లు నాయకత్వంలో, జగ్గయ్యపేట ఎస్సై జి రాజు సహకారంతో, నందిగామ శక్తి టీం ఇంచార్జ్ ఎస్సై. బి అభిమన్యు జగ్గయ్యపేట పట్టణంలోని విశ్వ భారతి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు 'శక్తి యాప్' పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గంజాయి వాడకం మరియు సేవించడం నేరము అని స్పష్టంగా తెలియజేయడంతో పాటు, డిజిటల్ అరెస్టు విధానం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతేకాక, విద్యార్థులకు చదువు ప్రాముఖ్యత, బాధ్యతాయుతమైన జీవనశైలి గురించి కూడా సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో శక్తి బృంద సభ్యులు భాగస్వాములైన వారిని ఉద్దేశించి వివిధ అంశాలపై వివరించారు: మహిళలపై వేధింపులు ఎలా గుర్తించాలి బాధితులు ఎలాంటి భయాలు లేకుండా పోలీసులను ఎలా సంప్రదించాలి ర్యాగింగ్ మరియు డ్రగ్స్ వల్ల విద్యార్థుల భవిష్యత్తు ఎలా నాశనమవుతుంద 'శక్తి యాప్' వాడకాన్ని ప్రోత్సహించడం ద్వారా మహిళల రక్షణ ఎలా మెరుగుపరుచుకోవచ్చో పెట్టి యాప్ సభ్యులు అవగాహన కల్పించారు.

# గండ్రాయి ఆదర్శ పాఠశాలలో వరలక్ష్మీ వ్రతం, రాఖీ పండుగ వేడుకలు



**జగ్గయ్యపేట, ఆగస్టు 7 మనం న్యూస్:** రాబోయే రెండురోజులలో వచ్చే వరలక్ష్మి వ్రతం ,రాఖీపౌర్ణమి (రక్షాబంధన్)ని పురస్కరించుకొని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల గండ్రాయి మెయిన్ నందు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని అందరు ఆడపిల్లలకు రిబ్బ న్లు మరియు బొట్టు బిల్లల.ప్యాకెట్లు ను అందించ టమైనది.తదుపరి ఆడపిల్లలచే మగపిల్లలకు రాఖీలు కట్టించి స్వీట్లుపంచటమైనది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రదానోపాధ్యాయుడు రమేష్ బాబు మాట్లాడుతూ భారతదేశంలోని మహిళలు అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకొనే పండుగలలో వరలక్ష్మి వ్రతం ముఖ్యమైనదని ఇది ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో రెండవ శుక్రవారం జరుపుకుంటారని, రక్షాబంధన్ అనేది అన్నాచెల్లెల్ల అనుబంధానికి ప్రతీక అనితెలియపర్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బారావు, దేవదానం, పద్మావతమ్మ, ముక్తేశ్వరావు, మద్యాన్ని భోజనపథకం నిర్వాకులు, ఆయా ,అంగన్వాడీ టీచర్ తిరుపతమ్మ ,విద్యార్థులు పాల్గొన్నారు.


# కనకదుర్గాదేవిగా దర్శనమిచ్చిన ముత్యాలమ్మ



**జగ్గయ్యపేట, ఆగస్టు 7 మనం న్యూస్:** శ్రావణ మాస ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో అమ్మవారిని రెండవ గురువారం కనకదుర్గాదేవిగా అలంకరించారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు పూజలను నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.

## ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న సి ఐ. పి వెంకటేశ్వర్లు దంపతులు

పట్టణంలోని ముత్యాలమ్మ అమ్మవారిని జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ గురువారం సందర్భంగా అమ్మవారికి సంప్రదాయబద్ధంగా బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా సిఐ పి వెంకటేశ్వర్లు దంపతులను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అప్పన మణికుమార్, ఉపాధ్యక్షులు నోముల శివకుమార్, కార్యదర్శి కొత్త రమేష్ కుమార్, జాయింట్ సెక్రటరీ కొంకిమళ్ళ సురేష్ ,కోశాధికారి అప్పన వెంకట పిచ్చయ్య ,కమిటీ సభ్యులు చేడే వెంకట శ్రీరంగం, దేవరశెట్టి నాగప్రసాద్, తునికి పాటి నాగమల్లేశ్వర చారి, ఆరేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## నూతనంగాఎన్నికైన సొసైటీ అధ్యక్షులు



**మైలవరం, ఆగష్టు 07 మనం న్యూస్:** స్థానిక సొసైటీ అధ్యక్షుడిగా: కర్రెడ్ల వెంకటనారాయణ, వెల్వడం సొసైటీ అధ్యక్షులుగా: పురమ సతీష్, చంద్రాల సొసైటీ అధ్యక్షురాలుగా: రాయల బాల త్రిపుర సుందరి, తోలుకోడు సొసైటీ అధ్యక్షులుగా: కోటగిరి వెంకటేశ్వరరావు, పుల్లూరు సొసైటీ అధ్యక్షులుగా: వజ్రాల సతీష్ కుమార్ రెడ్డి, చంద్రగూడెం సొసైటీ అధ్యక్షులుగా: మోర్ల రోశాలు, నియమితులు అయ్యారు.

## విద్యాశాఖధికారిగా బాధ్యతలు చేపట్టిన బండి. రాజు




**మైలవరం ఆగష్టు 07 మనం న్యూస్** :స్థానిక మండల విద్యాశాఖధికారిగా నూతన బాధ్యతలు స్వీకరించిన బండి. రాజు ని కలసి, సత్కరించిన అప్స డెమోక్రటిక్ రాష్ట్ర అధ్యక్షులు గొల్లపూడి మోహనరావు, జిల్లా అధ్యక్షులు శ్రీనివారావు, డివిజన్ సెక్రటరీ సురేష్, లక్ష్మీ, అనురాధ, చక్రధరరావు

## ఆకస్మిత తనిఖీలు నిర్వహించిన ఫుడ్ కమిషన్ చైర్మన్



**మచిలీపట్నం, ఆగష్టు 07(మనం న్యూస్):** ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాపరెడ్డి పలు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, సంక్షేమ వసతి గృహాలను ఆకస్మిక తనిఖీలు చేశారు.పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించి ఆరోగ్యాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయప్రతాపరెడ్డి మాట్లాడుతూ, అక్షయపాత్ర ఏజెన్సీ సిద్ధం చేస్తున్న ఆహార నాణ్యత పై కూడా ఫిర్యాదులు వస్తున్నాయని, రుచిగా ఉండటం లేదని ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం సందర్శించి వంటగది, ఆహార ముడి సరుకుల స్టోర్ రికార్డులు అంగన్వాడి కేంద్రాలను పరిశీలించామని తెలిపారు. పిల్లలకు ఆహారాన్ని అందించేటప్పుడు పరిశుభ్రతను పాటించకుండా, అపరిశుభ్ర వాతావరణంలో నాణ్యతలేని ఆహారాన్ని అందిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. విద్యార్థులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నాయని దీనిని అదృష్టంగా భావించి బాగా చదువుకోవాలని తెలిపారు.

## వినియోగదారులను ఆకట్టుకుంటున్న సామ్సంగ్ కొత్త ఫోల్డబుల్స్



**గాంధీనగర్, ఆగష్టు 7 మనం న్యూస్:** సామ్సంగ్ఏడవ తరం ఫోల్డబుల్ స్మార్ట్ఫోన్లు గెలాక్సీ జెడ్ఫోల్డ్7, జెడ్ ఫ్లిప్7, జెడ్ ఫ్లిప్7ఎఫ్ఈ భారతదేశంలో అపూర్వమైన ఆదరణను పొందాయి. ఎంపిక చేసిన మార్కెట్లలో పూర్తిగా స్టాక్ కూడా అయిపోయింది అని కంపెనీ తెలిపింది. జూలై 9న ఈ ఫోన్లను విడుదల చేసిన తరువాత మొదటి 48గంటల్లోనే 2.1 లక్షలకు పైగా ప్రీ-ఆర్డర్లను సామ్సంగ్అందుకుంది. అద్భుతమైన అమ్మకాల నేపథ్యంలో, అపూర్వ అవకాశాలు కలిగిన కీలకమైన వ్యూహాత్మక మార్కెట్ గా భారతదేశం నిలుస్తుందని సామ్సంగ్సౌత్వెస్ట్ ఆసియా ప్రెసిడెంట్, సీఈఓ జెబి పార్క్ అన్నారు.

# ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి




**విజయవాడ సెంట్రల్ ఆగష్టు 7 (మనం న్యూస్):** నియోజకవర్గంలోని ఇళ్ల ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి పైకప్పుల పై సౌర పలకలు ఏర్పాటు చేసుకొని సౌర విద్యుత్ పొందడానికి ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించండి ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకంపై ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ లకు డివిజన్ పార్టీ ఇన్చార్జిలకు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు బి ఎల్ ఎ లకు శిక్షణ తరగతులను నిర్వహించి పూర్తిసమాచారం అందించే కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది బొండా ఉమా మాట్లాడుతూ భవిష్యత్తులో కరెంటు చార్జీలు ఉండని సోలార్ ద్వారా నియోజకవర్గం లోని 267 బూత్ లెవెల్ ఏజెంట్లకు పూర్తి వివరాలను అందించి, ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ వాడకండి ఇంటి యజమానులకు తెలియజేసి వారి ద్వారా రాయితీలు పొందే ఆయనకు రుణాలు ఇచ్చే సోలార్ పలకలను తక్షణమే ఏర్పాటు చేసుకునే విధంగా కార్యకర్తలు ఖ్లు అధికారులు పనిచేయాలనినియోజకవర్గంలో ప్రజలకు కరెంటు చార్జీలు ఎక్కువగా వస్తున్నాయి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో దానికి ప్రత్యామ్నాయ మార్గంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇజంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టినటువంటి ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకంపై ప్రజలకు ఒక అవగాహన కల్పించాలనిగత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చెల్లించవలసినటువంటి కరెంటు బకాయిలను కూడా నేడు ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం పై పడడం వల్ల విద్యుత్ వినియోగదారులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని గ్రహించినటువంటిముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్లో సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తిని ఉత్పత్తి చేస్తూ ప్రతినెల దానిలో నుండి వినియోగదారుడు విద్యుత్ వాడుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశారని అలాగే 3 కిలోవాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి ఏర్పాటు చేయడానికి రూ.1.45 లక్షలు ఖర్చు అయితే గరిష్టంగా రూ.78 వేలు రాయితీగా అందిస్తుంది అని అవసరమైతే బ్యాంకు రుణం కూడా పొందవచ్చు ఇంటిపై ఏర్పాటు చేసుకునే సోలార్ వ్యవస్థ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో తొలి 300 యూనిట్లు లబ్ధిదారుడు ఉచితంగా వాడుకోవచ్చు అనిమిగిలిన యూనిట్లను నెట్ మీటరింగ్ ద్వారా విక్రయించుకుని వినియోగదారుడు ఆదాయం కూడా పొందొచ్చు అని1 కిలో వాట్ రూ 30 వేలు 2 కిలో వాట్లకు రూ60 వేలు 3 కిలో వాట్లకు రూ78 వేలు సబ్సిడీ రాయితీ అందుతుంది అనికాలనీవాసుల సంక్షేమ సంఘాలు, బృందంగా నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారు ఉమ్మడి ప్రాంతంలోని విద్యుత్ దీపాలు వాహనాల చార్జింగ్ స్టేషన్ కోసం 500 కిలో వాట్ల వరకు రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవచ్చుఅనిఇందుకోసం ఒక్కో కిలోవాటుకు 18 వేల వరకు రాయితీ లభిస్తుంది అని, సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థ ఏర్పాటుకు సబ్సిడీ మొత్తాన్ని ప్రభుత్వమే ఇస్తుంది అని, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో 1,80,000 వేల ఇల్లు ఉన్నాయని అందులో దాదాపుగా 50వేల ఇళ్లకు సోలార్ పలకలు అమర్చిన నియోజకవర్గం ఒక థర్మల్ పవర్ స్టేషన్ గా మారుతుందని దీని ద్వారా ఎంతో కరెంటును ఉత్పత్తి చేయవచ్చని ప్రజలకు దీని పట్ల అవగాహన తీసుకొని రావాలని బొండా ఉమా సూచించారుటిడిపి రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్ క్లస్టర్ ఇంచార్జ్ దాసరి కనకారావు కో క్లస్టర్ మరక శ్రీనివాస్ కంచి ధన శేఖర్ పిరియా డివిజన్ అధ్యక్ష ఇంచార్జ్ ప్రధాన కార్యదర్శుల పాల్గొన్నారు

## వాంబే కాలనీలోని చాపల మార్కెట్ స్థలం పరిశీలించిన ఎమ్మెల్యే



**విజయవాడ సెంట్రల్ ఆగష్టు 7(మనం న్యూస్):** నిమిత్తం ప్రభుత్వ విప్ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మరియు మార్కెటింగ్ అధికారులు కార్పొరేషన్ అధికారులు విచ్చేస్తారు డంపింగ్ యార్డ్ లోని 2 ఎకరాలు స్థలం ను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మార్కెటింగ్ శాఖకు అప్పజెప్పడం జరిగిందని, విజయవాడ నగరంలో 1950 దశకంలో కట్టినటువంటి బీసెంట్ రోడ్ చాపల మార్కెట్ అనంతరం జరిగిన పట్టణీకరణలో రద్దీ పెరిగిపోయిన కారణంగా డ్రైనేజీ సమస్యల వల్ల ట్రాఫిక్ సమస్యలు తదితర అనేక ఇబ్బందులు పడుతున్నామని చేపల వ్యాపారులు పలుమార్లు నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు దృష్టికి తీసుకొని వెళ్ళగా వారు సానుకూలంగా స్పందించి రెండు ఎకరాలను చేపల మార్కెటు కేటాయించేలా కృషి చేశారు ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ మార్కెటింగ్ స్థలంలోని రెండు ఎకరాలను వారికి కేటాయించేలా ప్రభుత్వాన్ని ఒప్పించి ఈరోజు మార్కెటింగ్ అధికారులు మరియు చేపల వ్యాపారులు కార్పొరేషన్ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేయడం జరిగిందని విజయవాడ నగరం విస్తరించిన కారణంగా బీసెంట్ రోడ్ లోని చేపల మార్కెట్ వల్ల ఒక పక్కన చేపల వ్యాపారులు వస్త్ర వ్యాపారులు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆ ప్రాంతంలో సరైన వాహన నిలుపుదలకు స్థలం లేకపోవడం వల్ల మరియు డ్రైనేజీ సమస్య వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మార్కెటింగ్ శాఖ మంత్రి మార్కెటింగ్ అధికారులతో మాట్లాడి ఈ స్థలం ఈరోజు మార్కెట్కు కేటాయించడం జరిగిందని త్వరలోప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేపించి 8 కోట్ల రూపాయలతో అత్యంత ఆధునీకరణంగా అన్ని రంగులతో ఈ మార్కెట్ ను డ్రైనేజీ వ్యవస్థతో నిర్మించి ప్రారంభిస్తామని తెలియజేసారు త్వరలోనే అత్యంత ఆధునీకరణంగా సౌకర్యవంతంగా బావి తరాలకు ఉపయోగపడే విధంగా హోల్సేల్ మోడ్రన్ చాపల మార్కెట్ నిర్మిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో బీసెంట్ రోడ్ చాపల మార్కెట్ యూనియన్ అధ్యక్షులు భాష వెంకటేశ్వరరావు ఘంటా కృష్ణమోహన్ ఈ ఈ చంద్రశేఖర్ ప్రసాదు పెరియా సోమేశ్వరరావు మార్కెటింగ్ శాఖ అధికారులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# మన సంస్కృతీ వైభవ ప్రతీక చేనేత



- **చేనేత వస్త్రాల కమిషనర్ రేఖా రాణి**

**విజయవాడ తూర్పు ఆగష్టు 7 (మనం న్యూస్ ):**భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి ప్రతీకగా నిలిచిన మరియు స్వదేశీ చేనేత ఉత్పత్తుల వాడకాన్ని ప్రోత్సహించిన స్వదేశీ ఉద్యమాన్ని గుర్తుచేస్తుంది జాతీయ చేనేత దినోత్సవం అని చేనేత మరియు స్త్రాల కమిషనర్ శ్రీమతి రేఖా రాణి తెలిపారు. గురువారం విజయవాడ మాచవరంలోని వీవర్స్ సర్వీస్ సెంటర్లో జరుపుకున్న జాతీయ చేనేత కార్యక్రమాన్ని చేనేత వస్త్రాల కమిషనర్ శ్రీమతి జి. రేఖా రాణి ప్రారంభించారు. అనంతరం చేనేత వస్త్రాల కమిషనర్ మాట్లాడుతూ ఈ ప్రాంతం యొక్క సామాజిక-ఆర్థిక అభివృద్ధిలో చేనేత రంగం యొక్క ప్రాముఖ్యతను కేంద్ర ప్రభుత్వం గుర్తించారన్నారు అందుకే ప్రతి ఏడాది ఆగష్టు 7 న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు భారత ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖలోని చేనేత అభివృద్ధి కమిషనర్ కార్యాలయం కింద పనిచేస్తున్న విజయవాడలోని వీవర్స్ సర్వీస్ సెంటర్ 2025 జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుందన్నారు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు మాస్టర్ వీవర్లు మరియు భారతదేశ గొప్ప చేతివృత్తుల వారసత్వానికి నివాళులర్పించడం గొప్ప విషయమన్నారువిజయవాడలోని వీవర్స్ సర్వీస్ సెంటర్లో జాతీయ చేనేత దినోత్సవ వేడుక భారతదేశ సాంప్రదాయ చేనేత నేత కళను కాపాడుకోవడం యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేసిందన్నారు చేనేత మరియు వస్త్రాలను ధరించడంలో గర్వ భావాన్ని ప్రేరేపించడం ఈ అకాల సృష్టిల సాంస్కృతిక ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం గా శ్రీమతి రేఖా రాణి తెలిపారు ఈ సంవత్సరం ప్రధాన కార్యక్రమం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో భారతదేశం అంతటా ఉన్న నేత కార్మికులు మరియు విద్యార్థులతో జరుగుతుందన్నారు విజయవాడలో ప్రధాన కార్యక్రమంతో పాటు ఈ కార్యాలయం పెడన హ్యాండ్లూమ్ పాకెట్ కృష్ణా జిల్లా మంగళగిరి హ్యాండ్లూమ్ పాకెట్ గుంటూరు జిల్లా వెంకటగిరి హ్యాండ్లూమ్ పాకెట్ తిరుపతి జిల్లా మురమండ హ్యాండ్లూమ్ పాకెట్ తూర్పు గోదావరి జిల్లా ఇసుకపల్లి హ్యాండ్లూమ్ పాకెట్ బాపట్ల జిల్లాలలో 5 కార్యక్రమాలను నిర్వహించిందన్నారున్యూఢిల్లీలోని జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ప్రత్యక్ష ప్రసారం చేశారన్నారు ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ నుండి ముగ్గురు వ్యక్తులు జాతీయ అవార్డులను ప్రదానం చేశారన్నారు వారిలో శ్రీ లక్కా శ్రీనివాసులు వెంకటగిరి సంత్ కబీర్ అవార్డు శ్రీ కర్నాటి మురళి పల్నాడు జాతీయ అవార్డు శ్రీ జుజారే నాగరాజు ధర్మవరం జాతీయ అవార్డు లను గౌరవనీయులైన భారత ప్రభుత్వ జౌళి శాఖ మంత్రి శ్రీ. భారతదేశ సాంస్కృతిక గుర్తింపు మరియు సామాజిక-ఆర్థిక వృద్ధిని పెంపొందించడానికి సాంప్రదాయ చేనేత ఉత్పత్తులను సంరక్షించడం మరియు ప్రోత్సహించడం యొక్క ప్రాముఖ్యతను గిరి రాజ్ సింగ్ నొక్కి చెప్పారు పాల్గొన్న వారికి మరియు ఇతర ప్రముఖులకు భారతదేశ చేనేత వస్త్రాలపై లఘు చిత్రాలను ప్రదర్శించారన్నారు 2024 సంవత్సరానికి ఎంపిక చేసిన నేత కార్మికులకు గౌరవనీయులైన భారత జౌళి మంత్రి చేనేత అవార్డులను కూడా అందించారన్నారువిజయవాడ వీవర్స్ సర్వీస్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ అనిల్ సాహు మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన వివిధ పథకాలైన ఎస్ డి సి పి హెచ్ ఎస్ ఎస్ వీవర్ ముద్ర రుణం నూలు సబ్సిడీ స్కాలర్షిప్ అవార్డు గ్రహీతలకు ఆర్థిక సహాయం మరియు సమర్థ్ శిక్షణలు మొదలైన వాటి గురించి సమాచారాన్ని వ్యాప్తి చేశారన్నారు ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వంలోని జౌళి మరియు రాష్ట్ర జౌళి శాఖ మంత్రి చేనేత పరిశ్రమకు వారి విలువైన కృషికి అసాధారణ నేత కార్మికులను సత్కరించారు కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ (హెచ్టి)/జనరల్ మేనేజర్ ఎం నాగేశ్వరరావు జి రాజారావు ఆప్కో జాయింట్ డైరెక్టర్ (హెచ్టి) ఆఫీస్ కమిషనర్ కార్యాలయం విజయవాడ కమర్షియల్,ఎ్పఇ ఎన్ హెచ్ డి సి మేనేజర్, కేవస్ సకోడ తదితరులు పాల్గొన్నారు

# ఎంఎస్ఎంఈ సబ్సిడీ బాధితులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి




- ఎస్సి, ఎస్టీ, ఓబీసీ వాహన యజమానుల విజ్ఞప్తి

**గాంధీనగర్, ఆగస్టు 7 మనం న్యూస్ ):** ఎంఎస్ఎంఈ సబ్సిడీ బాధితులను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. గురువారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సి, ఎస్టీ, ఓబీసీ వాహన యజమానులు మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ స్కీమ్' ద్వారా కొనుగోలు చేసిన వివిధ వాహనాలకు ప్రభుత్వం వెంటనే ఎస్సి, ఎస్టీ ,ఓబీసీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా అయినా రిలీజ్ చేసి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2020-2024 కాలంలో గత ప్రభుత్వం మాకు సబ్సిడీలు విడుదల చేయకుండా తీరని అన్యాయం చేసిందని కనీసం వాహనాలకు కిస్తీలు, డ్రైవర్ల, క్లీనర్ల జీతభత్యాలు, వాహన మెయింటినెన్స్ ఖర్చులు భరించలేని స్థితిలో తీవ్ర ఆర్థిక సంక్షోభంలోనికి నెట్టబడ్డామని వాటి నిర్వహణ నిమిత్తం ఇంట్లో బంగారం తాకట్టుపెట్టడం, ఇంటిపై ఋణాలు పొందడం జరిగిందన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నంగా మారిందని ఈ పరిస్థితికి రావడానికి గత ప్రభుత్వం కారణం అని ఆవేదన వ్యక్తం చేశారు. అద్దెబస్సుల యజమానులు మాట్లాడుతూ గత ప్రభుత్వ అక్రమ రివర్స్ టెండర్ విధానం వల్ల మాకు తీరని అన్యాయం జరిగిందని తెలిపారు. ఆర్.టి.సి కు అద్దె బస్సులు ఏర్పాటు చేసే క్రమంలో మైలేజ్ రాని రూట్లను మాకు కేటాయించి నెలకు రూ.50 వేల ఒక్కో బస్సులు మైలేజ్ రూపంలో నష్టపోవడం, మా డ్రైవర్లను ఆన్కాల్ డ్రైవర్స్ పేరిట, వారికి మా కంటే ఎక్కువ పేమెంట్స్ చేసి ఆర్.టి.సి వాడుకుంటూ మాకు డ్రైవర్ల కొరతతో బస్సులు నడపలేక ఆగిపోయి ఆ రోజు ఆధాయం కోల్పోయేనష్టం, ఆరోజు బస్సు ఆగినందుకు వేసే ఫైన్స్ ద్వారా నష్టం... ఇలా వేలకు వేలు నష్టపోయి బస్సులు నడపలేని స్థితిలో వున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. కనీసం సబ్సిడీలు రిలీజ్ చేస్తే కొంత ఊరట పొందుతామని ఆర్.టి.సి అద్దె బస్సు యజమానులుగా మా విన్నపమించారు. దళిత పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలనే ఆశతో వున్న మాకు గత ప్రభుత్వం సబ్సిడీలు రిలీజ్ చేయకుండా తీరని అన్నాయం చేయడం వల్ల మా కుటుంబాలు రోడ్డున పడ్డపరిస్థితిలో వున్నామని. కూటమి ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలని, మే 15 నాటికి రిలీజ్ చేస్తామని పత్రికాముఖంగా సంబంధిత మంత్రులు కూడా హామీ ఇచ్చారని, కాని నేటికి విడుదల కాలేదని, కనీసం ఇప్పటికయినా మా ఆవేదన అర్ధం చేసుకొని ఎస్.సి., ఎస్.టి సబ్ ప్లాన్ నిధుల నుంచి అయినా సబ్సిడీల రిలీజ్ చేసి ఆదుకోవాలని తెలిపారు. దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి మేళం భాగ్యరావు మాట్లాడుతూ న్యాయమైన ఈ సమస్యను ముఖ్యమంత్రి గారు స్పందించి సబ్సిడీలను రిలీజ్ చేసి దళిత ఎంట్రప్రెనెయిర్ లను ఆదుకోవాలని కోరారు.షెడ్యూలు క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ మేడిదబాబురావు మాట్లాడుతూ గత 'జగన్' ప్రభుత్వం ఎస్.సి., ఎస్.టి లకు అన్యాయం చేసిందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఏపీఎస్ ఆర్టీసీ అద్దెబస్సు యజమానుల రాష్ట్ర అధ్యక్షులు ఈరి రాజశేఖర్ మాట్లాడుతూ త్వరలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి వర్యులను కలిసి విన్నవిస్తామని, త్వరలో మా సమస్య పరిష్కారం అవుతుందనే ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ టిప్పర్ వెహికల్ అసోసియేషన్ అధ్యక్షులు శామ్యూల్, లీగల్ ఎడ్వయిజర్ గంగోలు శ్యామ్యూలు, కమిటి సభ్యులు మహేష్, జి. విజయ్ కుమార్. కె. వర్ధనరావు. శామ్యూల్ రత్నకుమార్, మొగలి అద్దెయ్య, వెంకట్ తదితరులు పాల్గోన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన 33 మంది వ్యక్తులకు జరిమానా విధించిన న్యాయస్థానం

**విజయవాడ సెంట్రల్ ఆగస్టు 7 (మనం న్యూస్ ):** విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. వారి అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగినది ఈ నేపధ్యంలో ది.07-08-2025 వ తేదిన 2వ మరియు 4వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 33 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను ఆరవ ఆడిషనల్ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో ప్రవేశపెట్టగా గౌరవ న్యాయమూర్తి శ్రీ లెనిన్ బాబు గారు మొత్తం 33 మందిలో 04 మందికి ఒక్కొక్కరికి రూ.15,000/- చొప్పున రూ.60,000/-, మిగిలిన 29 మందికి ఒక్కొక్కరికిరూ.10,000/- చొప్పున రూ.2,90,000/- మొత్తం 33 మందికి రూ.3,50,000/- జరిమానా విధించడం జరిగింది ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ తెలిపారు

# మెగా రక్తదాన శిభిరం




**హనుమాన్ జంక్షన్ ; ఆగస్ట్ 7 ( మనం న్యూస్ ):** పతంజలి ఫుడ్స్ అంపాపురం లో పూజ్య రాందేవ్ బాబా ఆశీస్సులతో సంస్థ జనరల్ మేనేజర్ టి వి రమణ 64 వ జన్మదినం సందర్భంగా తలసేమియా వ్యాధిగ్రస్తుల రక్త మార్పిడి వైద్యం నిమిత్తం గురువారం ఏలూరు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మేఘా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సంస్థ డి జి ఎం కలపాల శ్రీనివాస్ రావు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. తనతో పాటు రక్తదానం చేసిన 80 మంది కార్మికులు 75 యూనిట్లు రక్తం అందించారు. వారందరినీ అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తలసేమియా వ్యాధి గ్రస్తుల కొరకు మా పతంజలి సంస్థ తరపున ఇకపై విరివిగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ జనరల్ మేనేజర్ టి వి రమణ, హెచ్ ఆర్ జి.చంద్ర శేఖర్ రావు, రెడ్ క్రాస్ పి అర్ ఓ కె వి. రమణ,లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బి.సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతితో మమేకం మనసుకు హాయినిచ్చింది



**హనుమాన్ జంక్షన్ : ఆగస్ట్ 7. ( మనం న్యూస్ ):** హనుమాన్ జంక్షన్లో విశ్వహిందూ పరిషత్ జాతీయ ట్రస్టీ పుట్టగుంట సతీష్కుమార్ ఫామ్ హౌస్ ని సందర్శించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. పుట్టగుంట సతీష్ కుమార్ ఆహ్వానం మేరకు గురువారం మధ్యాహ్నం హనుమాన్ జంక్షన్ లో పుట్టగుంట ఫాం హౌస్ ను మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, విజయా డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు, ఆంధ్రా హాస్పటల్ ఎం డి రమణ మూర్తి , స్థానిక ప్రముఖు లు పుట్టగుంట తో కలసి సందర్శించారు. ఈ ప్రాంతానికి చెందిమిత్రులందరినీ ఒకే చోట కలవడం సంతోషాన్నిచ్చిందని అన్నారు.ఆహ్లాదకరమైన గ్రామీణ వాతావరణంలో పాడి పశువులు, ఆవులు సంరక్షణ, ప్రకృతి పరిరక్షణలకు ప్రాధాన్యతనిస్తూ ప్రకృతితో మమేకమవుతున్న వాతావరణం చూసి మనసు సంతోషమయ్యిం దన్నారు. ఆశాజ్యోతి స్కూల్ కు చెందిన అక్కడ ప్రత్యేక అవసరాలు ఉన్న దివ్యాంగులకు దుస్తులను పంపిణీ చేశారు. ఫామ్ హౌస్ లో ఉన్న శ్రీ కృష్ణ భగవానుడి దేవాలయంలో పూజలు చేశారు. ముందుగా పుట్టగుంట వెంకయ్య నాయుడు కి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. జ్ఞాపిక అందించారు. అక్కడ ఉన్న పత్రికా విలేకరులను పేరు పేరున పరిచయ కార్యక్రమం చేశారు. విలేఖర్లతో కలసి ఫోటో తీఇంచుకున్నారు. పుట్టగుంట పరిచయ కార్యక్రమం లో బాగంగా గ్రామీణ ప్రాంతం లో హాస్పిటల్ పెట్టి సేవలందించాలని అనుకోవటం అభినందించదగ్గ విషయమని అన్నారు. మెడివ్యాలి ఎం డి, చక్రవర్తి ని ప్రశంసించారు. స్థానిక ప్రముఖులతో పాటు పారిశ్రామిక వేత్తలు, లయన్స్ మాజీ గవర్నర్లు , లయన్స్ క్లబ్ సభ్యులు హాజరయ్యారు.

# బాధిత కుటుంబానికి ఎల్ఓసీ అందజేత




**విజయవాడ పశ్చిమ ఆగస్టు 7 (మనం న్యూస్):** ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఎల్ ఓ సి ను గురువారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి అందజేశారు. 43 వ డివిజన్ ఊర్మిళానగర్ రెడ్డి కాలనీకు కు చెందిన ఆర్ నారాయణరెడ్డి (69) ప్రోస్ట్రేట్ గ్రంధి సమస్యతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. తనకి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేశారు. మంజూరైన రూ 1 లక్ష 80 వేల ఎల్ ఓ సీ పత్రాన్ని బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు త్వరితగతిన ఎల్ ఓ సీ మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు బీజేపీ మహిళా మోర్చా నేతలు బొమ్మదేవర రత్నకుమారి కూటమి నేతలు ఆకారపు విజయ కుమారి గన్నవరపు శ్రీనివాసరావు మంగళపురి మహేష్ గడ్డిపాటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ని కలిసిన అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లు



**విజయవాడ సెంట్రల్ ఆగస్టు 7 (మనం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ లో పోలీస్ సిబ్బందికి కల్పించిన పదోన్నతులలో భాగంగా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. ఎన్.టి.ఆర్.జిల్లా లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి సర్వీసు ప్రాతిపదికన అర్హతను బట్టి 12 మందికి హెడ్ కానిస్టేబుల్ నుండి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ లు గా పదోన్నతులు కల్పించి బదిలీ చేయడం జరిగింది. ఈ నేపధ్యంలో వీరందరూ ఈ రోజు పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారిని వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి వారి చేతుల మీదుగా నూతన భాధ్యతలు స్వీకరించినారు

**పోలీస్ కమీషనర్ ని కలిసిన నూతన అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లు వివరాలు**

**శ్రీ కె.ఎస్.నారాయణ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ -1666**
**శ్రీ టి.వి.శివయ్య అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్-1615**
**జే.మన్మధరవు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్-1634**
**ఎస్.కె.శంషద్దీన్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్-1614**
**సయ్యద్ ఉమర్ ఫరూక్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్-1613**
**హబీబ్ రెహమాన్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్-1675**
**ఎస్.శ్రీనివాసరావు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్-1488**
**కె.వెంకటేశ్వర రావు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్-1658**
**వై.సురేష్ - అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్-1638**
**బి.రంగారావు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్-1662**
**ఎస్.వి.రంగయ్య అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్-1636**
**బి.ప్రసాద రావు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్-1664**

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ పదోన్నతులు పొందిన సిబ్బందికి అబినందనలు తెలియజేసినారుఈ కార్యక్రమంలో అడ్మిన్ డి సి పి శ్రీమతి కె జి వి సరిత ఐ పి ఎస్ పోలీస్ అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా అద్యక్షులు సోమయ్య పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గున్నారు

## దాడి చేసి చంపుతానని బెదిరించిన కేసులో నిందితునికి 6 నెలల సాధారణ జైలు శిక్ష మరియు జరిమానా విధించిన న్యాయస్థానం

**విజయవాడ సెంట్రల్ ఆగస్టు 7 (మనం న్యూస్ ):** ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధి లోని మాచవరం పోలీస్ స్టేషన్లో నమోదైన క్రైం.నెంబర్ 168/2023 సెక్షన్ 324, 506 ఐపిసి కేసులో నిండితుడైన విజయవాడ మాచవరం వుడ్ పేట శిఖామణి సెంటర్ ఏరియాకు చెందిన కొండపల్లి లక్ష్మణ రావు (36 సం.) పై నేరం ఋజువైనందున ది.07.08.2025 వ తేదీన గౌరవనీయులైన 1వ అడిషనల్ చీఫ్ జ్యూడిష్యల్ మెజిస్ట్రేట్ శ్రీ ఎం.ఎస్.కరీముల్లా గారు నిందితునికి ఆరు నెలల సాధారణ జైలు శిక్ష మరియు రూ.1,000/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగిందిఈ కేస్ కు సంబంధించి ఫిర్యాది మాచవరం పోలీసు స్టేషన్ పరిదిలోని గిరిపురం ఏరియాలో తన కుటుంబంతో కలిసి జీవిస్తున్నట్లు, 11 సంవత్సరాల క్రితం తన పెద్ద కుమార్తెను వుడ్ పేట శిఖామణి సెంటర్ ఏరియాకు చెందిన కొండపల్లి లక్ష్మణరావుకు ఇచ్చి వివాహం చేసినట్లు, వారి ఇద్దరి మధ్య మనస్పర్థాలు రావడంతో ఒక సంవత్సరం క్రితం తల్లి అయిన ఫిర్యాది వద్దకు వచ్చి ఉంటున్నట్లు ఈ క్రమంలో ఆమె పిల్లలు కొట్టు వద్దకు వెళ్లారని ఎందుకు వచ్చారు ఇంకోసారి వస్తే చంపుతా అని లక్ష్మణ రావు బెదిరించినట్లు అనంతరం పిల్లల వెనకాల ఇంటికి వెళ్ళి ఫిర్యాది కుమార్తెను కొట్టినట్లు ఎందుకు కొడుతున్నావ్ అని వెళ్ళిన ఫిర్యాదిని పక్కన ఉన్న సిమెంట్ రేకుతో కొట్టగా రక్తగాయం అయినట్లు వెంటనే చికిత్స నిమిత్తం హాస్పిటల్ కు వెళ్ళి చికిత్స చేయించుకుంటున్నట్లు కావున ఫిర్యాదిని కొట్టి చంపుతాను అని బెదిరించిన లక్ష్మణరావుపై విచారించి తగు చర్య తీసుకోవాలని ఇచ్చిన ఫిర్యాదుపై మాచవరం సబ్ ఇన్స్పెక్టర్ శ్రీమతి బి.నాగమణి గారు క్రైం.నెంబర్ 168/2023 సెక్షన్ 324, 506 ఐపిసి గా కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు సదరు సంఘటనపై దర్యాప్తు అనంతరం ది.17.02.2023 వ తెదిన అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపెట్టడం జరిగింది. విచారణ అనంతరం పైన తెలిపిన కేసులో నిండితుడైన విజయవాడ మాచవరం వుడ్ పేట శిఖామణి సెంటర్ ఏరియాకు చెందిన కొండపల్లి లక్ష్మణ రావు (36 సం.) పై నేరం ఋజువైనందున ది.07.08.2025 వ తేదీన గౌరవనీయులైన 1వ అడిషనల్ చీఫ్ జ్యూడిష్యల్ మెజిస్ట్రేట్ శ్రీ ఎం.ఎస్.కరీముల్లా నిందితునికి ఆరు నెలల సాదారణ జైలు శిక్ష మరియు రూ.1,000/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగిందిఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అస్సిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి ఎన్.ఉమావతి సి.యమ్.ఎస్. ఇన్స్పెక్టర్ శ్రీ జగదీశ్వర రావు మాచవరం సబ్ ఇన్స్పెక్టర్ బి.నాగమణి గారు మరియు సి.యమ్.ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 8 మంది సాక్షులను విచారించడం జరిగింది

## విజయవాడలో ఏసీబీకి చిక్కిన భారీ తిమింగలం



**విజయవాడ సెంట్రల్ ఆగస్టు 7 (మనం న్యూస్ ):** విజయవాడ ఏపీలో ఏసీబీ( అఇఆ )కి భారీ తిమింగలం చిక్కింది విజయవాడలో లంచం తీసుకుంటూ గిరిజన సంక్షేమశాఖ ఈఎన్సీ అబ్బవరపు శ్రీనివాస్ ఏసీబీ అధికారులకు చిక్కారు. గుత్తేదారు కృష్ణంరాజు నుంచి రూ.25లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్ల బిల్లులు చెల్లించేందుకు శ్రీనివాస్ భారీగా లంచం డిమాండ్ చేశారు గుత్తేదారు ఆయనకు ఇప్పటికే రూ.25లక్షలు చెల్లించారు మరో రూ.25లక్షలు ఇవ్వాలని శ్రీనివాస్ కోరడంతో కృష్ణంరాజు ఏసీబీని ఆశ్రయించారు ఏసీబీ అధికారులు వలపన్ని ఈఎన్సీని పట్టుకున్నారు.

## సరైన మోతాదులో పంటలకు ఎరువుల వినియోగం అత్యంత కీలకం

- **రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ డిల్లీ రావు, ఐఏఎస్.**

**విజయవాడ సెంట్రల్, ఆగస్టు 07 (మనం న్యూస్):** అధిక మోతాదులో పంటలకు ఎరువుల వినియోగిస్తుండటం వల్ల చీడ పురుగులు, తెగుళ్ల ఉధృతి పెరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ డిల్లీ రావు, ఐఏఎస్ అన్నారు. యూరియా పై 88 శాతం, డిఎపి పై 50.72 శాతం రాయితీను ప్రభుత్వం భరిస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ డిల్లీ రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులు కేవలం రసాయనిక ఎరువులను వినియోగిస్తూ వాటిని క్రమానుగతంగా పెంచుకుంటూ పోతున్నారని ,ఇది మంచి పరిణామం కాదని రైతులకు తెలియ చేశారు. రైతులు పాక్షికంగా వారు వినియోగిస్తున్న రసాయనిక ఎరువులలో కనీసం 20 నుండి 25 శాతం వరకు తగ్గించి వాటి స్థానములో సేంద్రీయ , పచ్చిరొట్ట ,జీవన ఎరువులను ,నూతన సాంకేతిక శ్రేణి నానో ఎరువులను వినియోగించి , నేల సారాన్ని రక్షించాలన్నారు . అధిక మోతాదులో పంటలకు ఎరువులు వినియోగిస్తుండటం వల్ల పంటలకు చీడ పురుగులు, తెగుళ్ల ఉధృతి ఎక్కువ అవటానికి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. కింద తెలిపిన టేబుల్ లోని సమాచారం ప్రకారం ( టేబుల్ జత చేయబడినది) ప్రతి ఎరువు బస్తా అసలు ధర ,వాటిపై ప్రభుత్వం అందిస్తున్న రాయితీ ,రాయితీపోను ప్రతి బస్తా గరిష్ట చిల్లర ధరను పేర్కొనటం జరిగింది. యూరియా విషయంలో 45 కిలోల బస్తా అసలు ధర రు.2234 రూపాయల పడుతుంటే ప్రభుత్వం రు.1967 రూపాయల రాయితీని 88 శాతం కల్పిస్తూ వాటి ధరను భరిస్తూ రైతులకు కేవలం రు.266.50 పైసలకు మాత్రమే యూరియా బస్తాను అందించటం జరుగుతున్నదని ,అదే దామాషాలో డిఎపి 50 కిలోల బస్తా అసలు ధర రు.2740 /- ఉంటే ప్రభుత్వ రాయితీ రు.1390/- కల్పించడం జరిగిందని,రాయితీ పోను ఒక బస్తాను రు.1350/- లకు రైతులకు మాత్రమే అందిస్తున్నామని తెలిపారు . యూరియా విషయంలో 88 శాతం, డిఎపి విషయంలో 50.72 శాతం రాయితీను భరించటం ద్వారా ఒక్క మన రాష్ట్రంలోనే అన్ని రకాల ఎరువులకు కలిపి రు.12500/- కోట్ల రూపాయల వరకు రాయితీను ప్రభుత్వం భరించటం జరుగుతున్నదని తెలిపారు. ప్రపంచ వాణిజ్య విధానాలలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురవుతున్న కూడా మన దేశంలోని రైతులు వ్యవసాయంలో మెరుగైన ఉత్పత్తులను సాధించటానికి ,పెరుగుతున్న జనాభాకి తగ్గట్లు ఆహార భద్రత కల్పిస్తూ ఆహార పోషక అవసరాల మేరకు అధికోత్పత్తి సాధించటానికి రసాయనిక ఎరువుల వినియోగంనకు బడ్జెట్లలో రాయితీలు కేటాయించి ఎరువులను సకాలములో అందించే ఏర్పాట్లు చేయడం జరుగుతున్నదని తెలిపారు. కాబట్టి ప్రస్తుత దేశ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా రైతాంగం విచక్షణ రహితముగా ఎరువులను వాడకుండా సిఫారసుమేర వాడాలని కోరారు . దేశ ఆర్థిక భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని రైతులు తమ యొక్క వ్యవసాయ విధానములో ఎరువులను సమగ్ర సమర్ధ వంతమైన పోషక యాజమాన్య పద్ధతులను ఆచరించటం అత్యంత అవసరం అని రైతులకు ప్రభుత్వం తెలియచేస్తున్నదని పేర్కొన్నారు .



## దుర్గగుడి లో ఎండోమెంట్ కమిషనర్ రామచంద్ర మోహన్ అధికారులతో వైదిక కమిటీ వారితో సమీక్ష సమావేశం

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 7 (మనం న్యూస్):** దసరా ఉత్సవ ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా ఉండాలి దేవదాయశాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 02 వరకు ఇంద్రకీలాద్రి పై జరిగే దసరా ఉత్సవాలుకు సంబందించిన ఏర్పాట్లు ప్రణాళిక బద్దంగా ఉండి భక్తులకు సులభంగా వేగంగా దుర్గమ్మ దర్శనం అయ్యేలా ఉండాలని దేవదాయ శాఖ కమిషనర్ కె రామచంద్ర మోహన్ అన్నారు ఇంద్రకీలాద్రి మహా మంటపం ఈవో కార్యాలయంలో జరిగిన సమావేశం లో కమిషనర్ మాట్లాడారువైదిక క్రతువులు సాంప్రదాయబద్ధంగా సరైన సమయాలకు జరుగాలని పూజా కైంకర్యములు పరోక్ష సేవలు నిమిత్తం తగు ప్రణాళిక ఉండాలని ఆదేశించారులడ్డు పోటు అన్న ప్రసాదం నిర్మాణాలు త్వరగా పూర్తి కావాలని భక్తుల రవాణా క్యూలైన్లు ఏర్పాటు త్రాగు నీరు అన్న ప్రసాదం ఏర్పాట్లు పక్కాగా ఉండాలని పేర్కొన్నారుదసరా ఉత్సవాలు 11 రోజులు నిమిత్తం అన్ని విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటునట్టు ఈవో శీనానాయక్ దేవదాయ కమిషనర్ కు వివరించారు. ఈ సమావేశంలో దసరా ఉత్సవ ప్రధాన అధికారి డి భ్రమరాంబ దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు అసిస్టెంట్ కమిషనర్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ సిబ్బంది పాల్గొన్నారు



## దసరా పండుగ పనుల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 7 (మనం న్యూస్ ):** వచ్చే దసరా పండుగ ఏర్పాట్లను పరిశీలిస్తున్న దసరా పండుగ 2025 సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలనే లక్ష్యంతో దుర్గ ఘాట్ జాతీయ రహదారి ప్రాంతం కనకదుర్గ నగర్ సైట్ మహా మండపం ప్రాంతాలను కలెక్టర్ లక్ష్మి షా పరిశీలించారు
మహా మండపం వద్ద ప్రసాదం క్యూ లైన్లను ప్రసాదాల నాణ్యత పారిశుధ్యం విషయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారో తనిఖీ చేసారు అలాగే ప్రసాదం కౌంటర్లో విక్రయిస్తున్న కవర్లను కూడా తనిఖీ చేసారు బయోడిగ్రేడబుల్ కవర్లను విక్రయిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేసారుప్రకారం భద్రతా ఏర్పాట్లు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారుపారిశుధ్య నిర్వహణ ఆలయ పరిసరాలు క్యూ లైన్లు ప్రసాదం పంపిణీ ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారుప్రథమ చికిత్స సౌకర్యాలు అత్యవసర పరిస్థితుల కోసం ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలని తగినంత వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు
ఈ పర్యవేక్షణలో కలెక్టర్తో పాటు దేవాలయ ఇంజనీర్లు కూడా పాల్గొన్నారు అవసరమైన పనులను భక్తులకు సౌకర్యాలను కల్పించే విషయాలపై చర్చించారు దసరా పనులు వేగవంతం చేయలని అదేశించినారు

